# పాలెస్టిన్ కు సెక్రెటరీ (ఈస్ట్) పర్యటన

జులై 9, 2015

విదేశాంగ శాఖలోని కార్యదర్శి (తూర్పు), శ్రీ అనిల్ వాధ్వా రెండు రోజుల పర్యటన పై జులై 8-9, 2015 న పాలెస్టిన్ వెళ్లారు.

ఈ రోజు సాయంత్రం, HE శ్రీ వాధ్వా, పాలెస్టిన్ స్టేట్ రాష్ట్రపతి HE శ్రీ మహ్మొడ్ అబ్బాస్ ను వెళ్ళి కలిసారు. సమావేశములో, ద్వైపాక్షిక బంధాలు మరియు పశ్చిమ ఆసియా మరియు ఆగిపోయిన మిడిల్ ఈస్ట్ శాంతి ప్రక్రియ వంటి అంశాలు ఇరు పక్షాలు చర్చించాయి. పాలెస్టిన్ స్టేట్ విదేశాంగ శాఖలోని ఉన్నతాధికారులను కూడా HE శ్రీ వాధ్వా కలిశారు.

HE శ్రీ వాధ్వా రేపు పాలెస్టిన్ స్టేట్ ప్రధాన మంత్రి HE డా. రామి హాందల్లాహ్ ను వెళ్ళి కలుస్తారు. HE శ్రీ వాధ్వా ఇంకా అసెర అల్-శమల్యేహ్ లో వున్న జవహర్ లాల్ నెహ్రూ బాలికల సీనియర్ స్కూల్ ను ప్రారంభిస్తారు. ఈ ప్రాజెక్టు పాలెస్టిన్ ప్రభుత్వానికి మరియు వారి ప్రజలకు భారత ప్రభుత్వము ఇచ్చిన కానుక. ఈ పాఠశాల పాలెస్టిన్ లోని అనేక భారత ప్రొజెక్టులలో ఒకటి మరియు పాలెస్టిన్ లో భారత్ చేస్తున్న సామర్థ్య పెంపుదల చర్యల్లో ఓ భాగం.

భారత ప్రభుత్వం తరఫున కొనసాగుతున్న మిగతా ప్రొజెక్టులలో అబు డీస్ లో జవహర్ లాల్ నెహ్రూ బాలుల సీనియర్ స్కూల్, అల్ కుడ్స్ యునివర్సిటి లో భారత్-పాలెస్టిన్ సెంటర్ ఫర్ ఎక్సెలెన్స్ ఇన్ ICT మరియు డిజిటల్ లెర్నింగ్ & ఇన్నొవేషన్ (రామల్లాహ్ తో సాటిలైట్ సెంటర్ తో సహా) ఏర్పాటు , మరియు పాలెస్టిన్ లోని ఏడు వృత్తి విద్యా శిక్షణ కేంద్రాలకు సాంకేతిక మరియు వృత్తి విద్యా శిక్షణ (TVET) పరికరాలు మరియు శిక్షణ సేవలు అందించుట వున్నాయి.